నమూనా - 6

[13 (1), 26 నియమాలను చూడండి]

## ఓటర్ల జాబితాలో పేరును చేర్చడానికి దరఖాస్తు

ఓటర్ల నమోదు అధికారిగారికి,
______________________ శాసనసభ/ £పార్లమెంటరీ నియోజకవర్గం.

మహాశయా,
పైన తెలిపిన నియోజక వర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితాలో నా పేరును చేర్చవలసిందిగా నేను కోరుతున్నాను. ఓటర్ల జాబితాలో చేర్చడానికి నా అభ్యర్థనకు మద్దతుగా దిగువ వివరాలను ఇవ్వడమైనది:

పూర్తి ముఖం కనిపించే విధంగా (3.5 సెం.మి X 3.5 సెం.మి) పాస్‌పోర్ట్ సైజు ఫోటో ఒకదానిని అంటించండి.

| | | | |
|---|---|---|---|
| I. దరఖాస్తుదారుని వివరములు | పేరు : | | ఇంటి పేరు (ఏదేని) : |
| .........జనవరి 1వ తేదీనాటికి వయస్సు#: | సంవత్సరాలు: | నెలలు: | లింగం (పురుషుడు/స్త్రీ/ఇతరులు) : |
| పుట్టిన తేది(తెలిసినచో) | రోజు: | నెల: | సంవత్సరం : |
| జన్మ స్థలం : | గ్రామం / పట్టణం : | | |
| | జిల్లా: | | రాష్ట్రం : |
| * తండ్రి/తల్లి/భర్త పేరు: | పేరు: | | ఇంటిపేరు (ఏదైనా): |

| | |
|---|---|
| II. ప్రస్తుత సాధారణ నివాసం వివరాలు ( పూర్తి చిరునామా) | |
| ఇంటి/ డోరు నెంబరు: | |
| వీధి/ప్రాంతం/ప్రదేశం /మొహల్లా/రోడ్డు : | |
| పట్టణం/గ్రామం | |
| పోస్టాఫీసు | పిన్‌కోడ్ : |
| తహశీలు /తాలూకా /మండలం /ఠాణా | |
| జిల్లా | |

III. ఈనియోజకవర్గపు ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఇప్పటికే చేర్చిన దరఖాస్తుదారుని కుటుంబ సభ్యుల వివరాలు:

| పేరు | దరఖాస్తుదారునితో బంధుత్వం | నియోజకవర్గం జాబితాలోని పార్టు నెంబరు | ఆ పార్టులో వరుస సంఖ్య | ఓటరు ఫోటో గుర్తింపు కార్డు నెంబరు |
|---|---|---|---|---|
| 1. | | | | |
| 2. | | | | |

£ శాసనసభ లేని కేంద్రపాలితప్రాంతాలు, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి.

# సంవత్సరాన్ని అంటే 2007, 2008 మొదలైనవాటిని తెలియజేయండి.

* అవసరంలేని వాటిని కొట్టివేయండి.

**IV.** ప్రకటన

నాకు తెలిసినంతవరకు, నేను విశ్వసించినంతవరకు ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నాను.

(i) నేను భారతదేశ పౌరుడిని

(ii) ................(తేదీ, నెల, సంవత్సరం) నుండి పై II పేరాలో తెలియజేసిన చిరునామాలో సాధారణ నివాసిని

(iii) ఏదేని ఇతర నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో నా పేరును చేర్చవలసిందిగా నేను దరఖాస్తుచేయలేదు.

(iv) *నాపేరును ఈ శాసనసభ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో లేదా ఏదేని ఇతర శాసనసభ నియోజకవర్గంలో ఇదివరకు ఎన్నడూ చేర్చలేదు.

లేదా

* ఈ క్రింది తెలియజేసిన చిరునామాలో నేను గతంలో సాధారణ నివాసిని అయినందున నా పేరును ------------------ రాష్ట్రంలోని ----------------------- నియోజకవర్గం ఓటర్ల జాబితాలో చేర్చిఉండవచ్చును. అందుచేత, ఆ ఓటర్ల జాబితానుండి నా పేరును తొలగించవలసిందిగా నేను కోరుచున్నాను.

| పూర్తి చిరునామా (గత సాధారణ నివాసం) | ఓటరు ఫోటో గుర్తింపుకార్డు నంబరు (ఇప్పటికే జారీచేసినట్లయితే) |
|---|---|
| ______________________ | ______________________ |
| ______________________ | జారీచేసిన తేది______________________ |
| ______________________ | |
| ______________________ | |

స్థలం :

తేదీ : దరఖాస్తుదారుని సంతకం లేదా వేలిముద్ర

మీ మొబైల్ నెంబరు / ఇ-మెయిల్ ఐ.డి. (ఆప్షనల్) . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ను దయచేసి తెలియచేయండి.

గమనికః తప్పుడు వివరణ లేదా ప్రకటన యిచ్చిన లేదా తనకు తెలిసి లేదా తను అబద్దమని విశ్వసించిన లేదా వాస్తవంకాదని నమ్మి వివరణను ఇచ్చిన ఎవరేని వ్యక్తి ప్రజాప్రతినిధుల చట్టం, 1950 (1950లో 43 వ చట్టం) లో 31 వ విభాగం క్రింద శిక్షార్హుడు.

* సముచితం కాని ప్రత్యామ్నాయాలను కొట్టివేయండి.

తీసుకున్న చర్య వివరములు
(నియోజక వర్గపు ఓటర్ల నమోదు అధికారి భర్తీ చేయవలసింది)

ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేయవలసిందిగా శ్రీ/శ్రీమతి/కుమారి ---------------------------------6వ నమూనాలో దాఖలు చేసిన దరఖాస్తును అంగీకరించడమైనది* / నిరాకరించడమైనది*.

18*/ 20 */26(4) £ నియమం క్రింద లేదా పురస్కరించుకొని అంగీకరించడానికి* లేదా 17*/ 20 */26(4) £ నియమం క్రింద లేదా పురస్కరించుకొని నిరాకరించడానికి* సవివరమైన కారణాలుః

స్థలం :

తేదీ : ఓటర్ల నమోదు అధికారి సంతకం ఓటర్ల నమోదు అధికారి ముద్ర

£ ఓటర్ల జాబితా తుది ప్రచురణ తరువాత నిరంతరం తాజాపరిచే సమయంలో

* సముచితం కాని ప్రత్యామ్నాయాలను కొట్టివేయండి.

ఫీల్డు అధికార్ల రిమార్కులు (అంటే బూత్ స్థాయి అధికారి, డిజిగ్నేటెడ్ అధికారి, పర్యవేక్షణాధికారి )

(నమూనా 6)

(ఈ పేజి బాగా మందంగా ఉండాలి. ఆ విధంగా ఉండటం వల్ల ఈ పేజీని పోస్టు ద్వారా పంపించినపుడు చినిగిపోదు / నలిగిపోదు)

| తీసుకున్న చర్యకు సంబంధించిన సమాచారం<br>(పేజి లోని I I వ విభాగాన్ని నియోజకవర్గంలోని ఓటర్ల నమోదు అధికారి పూర్తి చేసి I వ విభాగంలోని దరఖాస్తుదారుడు ఇచ్చిన చిరునామాకు పోస్టు చేయాలి) |
|---|

---------- మొదటి మడత ----------

I వ విభాగం

| పంపించేటప్పుడు ఓటర్ల నమోదు అధికారి పోస్టేజి స్టాంపును అంటించాలి |
|---|

**శ్రీ / శ్రీమతి / కుమారి ---------- 6వ నమూనాలో దాఖలు చేసిన దరఖాస్తు

| ** (పూర్తి చిరునామా) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఇంటి/ డోరు నెంబరుః | | | | | | | |
| వీధి/ప్రాంతం/ప్రదేశం /మొహల్లా/రోడ్డు ః | | | | | | | |
| పట్టణం/గ్రామం | | | | | | | |
| పోస్టాఫీసు | పిన్‌కోడ్ ః | | | | | | |
| తహశీలు /తాలూకా /మండలం /ఠాణా | | | | | | | |
| జిల్లా | | | | | | | |

** దరఖాస్తుదారుడు పూర్తి చేయాలి

---------- రెండవ మడత ----------

I I వ విభాగం

(ఏ) అంగీకరించి ---------- అసెంబ్లీ నియోజకర్గంలో ---------- భాగం----------వరుస నెంబరులో శ్రీ / శ్రీమతి / కుమారి ---------- పేరును నమోదు చేయుడమయినది.

(బి) ---------- కారణానికిగాను తిరస్కరించడమయింది.

తేది ః

ఓటర్ల నమోదు అధికారి

(చిరునామా)----------

----------

----------

----------

దరఖాస్తుకు రశీదు

**శ్రీ/శ్రీమతి/కుమారి----------6వ నమూనాలో దాఖలు చేసిన దరఖాస్తు అందింది

**చిరునామా ______

తేదిః

ఓటరు నమోదు అధికారి తరపున దరఖాస్తు స్వీకరించిన అధికారి సంతకం

చిరునామా______

** దరఖాస్తుదారులు పూర్తి చేయాలి

----------

## 6వ నమూనా దరఖాస్తును భర్తీచేయడానికి మార్గదర్శక సూత్రాలు
### సాధారణ సూచనలు

**6వ నమూనాను ఎవరు దాఖలు చేయవచ్చును.**

1. సవరిస్తున్నటువంటి ఓటర్ల జాబితాను పురస్కరించుకొని ఆ సంవత్సరం జనవరి 1వ తేదీన 18 సంవత్సరాలు లేదా అంతకుమించిన వయస్సు కలిగినట్టి మొదటిసారి దరఖాస్తుచేసుకొనే వ్యక్తి.

2. ఇప్పటికే ఆయన/ఆమె రిజిస్టరు చేసుకున్నట్టి నియోజకవర్గం వెలుపలకు ఆయన/ఆమె సాధారణ నివాసాన్ని మారుస్తున్నట్టి వ్యక్తి.

**6వ నమూనాను ఎప్పుడు దాఖలు చేయవచ్చును.**

1. నియోజక వర్గం ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటన తర్వాత దరఖాస్తును సమర్పించవచ్చును. ఇందుకోసం నిర్దేశించిన నిర్దిష్ట రోజులలోపే దరఖాస్తును సమర్పించాలి. సవరణ కార్యక్రమాలు ప్రకటించినపుడు ఈ కాలపరిమితి గురించి తగురీతిగా ప్రచారం చేయబడుతుంది.

2. దరఖాస్తులో ఒక ప్రతిని మాత్రమే సమర్పించాలి.

3. తుది ఓటర్ల జాబితాలో ఏదేని పేరును చేర్చవలసిందిగా కోరుతూ, సవరణ కార్యక్రమం జరగని సందర్భంలో కూడా సంవత్సరం అంతటా దరఖాస్తును చేసుకోవచ్చును. సవరణ జరగని కాలంలో దరఖాస్తును రెండు ప్రతులలో సమర్పించాలి.

**6-వ నమూనాను ఎక్కడ దాఖలు చేయవచ్చును.**

1. సవరణ కాలంలో, ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించిన ప్రకటించిన అధీకృత ప్రాంతాలవద్ద (చాలావరకు పోలింగ్ స్టేషన్ ప్రాంతాలు), అలాగే నియోజకవర్గంలోని ఓటరు నమోదుఅధికారి, సహాయ ఓటరు నమోదుఅధికారి సమక్షంలో దరఖాస్తును దాఖలు చేయవచ్చును.

2. సవరణ జరగని సంవత్సరంలోని మిగిలిన కాలంలో దరఖాస్తును ఓటరు నమోదుఅధికారి సమక్షంలో మాత్రమే దాఖలుచేయాలి.

**6వ నమూనాను ఎలా పూర్తి చేయాలి.**

1. మీరు రిజిస్ట్రేషను చేయదలుస్తున్న నియోజకవర్గం యొక్క ఓటరు నమోదుఅధికారికి దరఖాస్తును సమర్పించాలి. ఖాళీ ప్రదేశంలో నియోజకవర్గం పేరును తెలియజేయాలి.

2. **పేరు: (లిఖితపూర్వక రుజువుతో)**
   ఓటర్ల జాబితాలో , ఓటర్ల ఫోటో గుర్తింపుకార్డు (ఇపిఐసి) లో ముద్రించవలసిన పేరును తెలియజేయాలి . మొదటి గడిలో ఇంటిపేరు కాకుండా పూర్తి పేరును రాయాలి. ఇంటి పేరును రెండవ గడిలో వ్రాయాలి. మీకు ఇంటిపేరు లేని సందర్భంలో యివ్వబడిన పేరును వ్రాయండి. ఓటరు పేరు లేదా ఇంటిపేరు భాగంలో కులం పేరును వాడినపుడు మినహా కులాన్ని తెలియజేయనవసరం లేదు. శ్రీ,కుమారి, శ్రీమతి, ఖాన్, బేగం, పండిట్ వంటి గౌరవవాచకాలను తెలియజేయవలసిన అవసరం లేదు.

3. **వయస్సు: (లిఖితపూర్వక రుజువుతో)**
   ఓటర్ల జాబితా సవరణను పురస్కరించుకొని ఆ సంవత్సరం యొక్క జనవరి 1వ తేదీనాటికి దరఖాస్తుదారునికి 18 లేక అంతకుమించిన వయస్సు ఉండాలి. వయస్సును సంవత్సరాలు, నెలలో తెలియజేయాలి.
   ఉదా: 1-1-1991 తేదీన లేక అంతకుముందు పుట్టిన ఒక వ్యక్తి 1-1-2009 తేదీ నుండి జరిగే సవరణను పురస్కరించుకొని ఓటర్ల జాబితాలో చేర్చడానికి అర్హత కలిగివుంటారు. 2-1-1991 తేదీన లేదా ఆటుపిమ్మట 1-1-1992 వరకు పుట్టిన వ్యక్తులు 1-1-2010 తేదీ పరంగా జరిగే తదుపరి సవరణకు అర్హులైవుంటారు.

4. **లింగం :**
   ఇందుకోసం ఉద్దేశించిన స్థలంలో అంటే, మహిళ/పురుషుడు/ఇతరులు అని పూర్తిగా వ్రాయండి. నపుంసకులు ఈ రెండింటిలో ఏదేని ఒక అభిమతాన్ని ఎంచుకోవాలి. మహిళ లేదా పురుషుడుగా వర్ణించడానికి ఇష్టపడనివారు "ఇతరులు" అని వ్రాయాలి.

5. **పుట్టిన తేది (లిఖితపూర్వక రుజువుతో)**
   తేదీ, నెల, సంవత్సరం కోసం నిర్దేశించిన స్థలంలో పుట్టిన తేదీని అంకెలలో వ్రాయండి.
   పుట్టిన తేదీ రుజువుకు ఈ క్రింది వాటిని జతచేయాలి.

   (i). ఒక మున్సిపల్ అధికార వర్గం లేదా జనన మరణాల రిజిస్ట్రార్ జిల్లా కార్యాలయం వారు జారీచేసిన పుట్టిన తేదీ ధృవపత్రం లేదా బాప్టిజమ్ సర్టిఫికెట్ లేదా
   (ii). దరఖాస్తుదారు చివరిగా హాజరయిన పాఠశాల (ప్రభుత్వం/ రికగ్నైజ్డ్) నుండిలేదా గుర్తింపు పొందిన ఏదేని ఇతర సంస్థల నుండి జారీచేయబడిన బర్త్ సర్టిఫికెట్ లేదా

(iii). పదవతరగతి లేదా ఆ పైన ఉత్తీర్ణులైన ఎవరైనా వ్యక్తి , పదవతరగతి మార్కుల జాబితాలో పుట్టిన తేదీ పొందుపరచినట్లయితే, అట్టి జాబితా యొక్క నకలును పుట్టిన తేదీ రుజువుకై సమర్పించవలయును, లేదా

(iv). పుట్టిన తేదీ పొందుపరిచిన 8వ తరగతి మార్కుల జాబితా లేదా

(v). పుట్టిన తేదీ పొందుపరిచిన 5వ తరగతి మార్కుల జాబితా లేదా

(vi). 10వ తరగతి లోపు చదవని ఎవరైనా వ్యక్తులు, తల్లిదండ్రులలోఎవరేని ఒకరు అనుబంధం-1లో ఇచ్చిన నిర్ధిష్ట నమూనాలో ఒక ప్రకటనను జతచేయాలి. (తల్లిదండ్రులలో ఒకరు వయస్సుకు సంబంధించిన ప్రకటన ఇచ్చిన సంధర్భంలో , బూత్ లెవెల్ అధికారి / ఓటర్ల నమోదు అధికారి / సహాయ ఓటర్ల నమోదు అధికారి ముందు వెరిఫికేషను కొరకు దరఖాస్తుదారు స్వయంగా హాజరు కావాలి), లేదా

(vii). పదవ తరగతి వరకు చదవని మరియు తల్లిదండ్రులిద్దరూ సజీవంగా లేని వ్యక్తులు, సదరు గ్రామ పంచాయితీ సర్పంచ్ లేదా మునిసిపల్‌కార్పోరేషను / మునిసిపల్ కమిటీ సభ్యులు జారీచేసిన వయస్సును ధృవీకరించే సర్టిఫికేటు.

గమనిక: 18 నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దరఖాస్తుదారులు మాత్రమే వయస్సుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను సమర్పించవలయును. మిగిలిన సంధర్భంలో, దరఖాస్తుదారు ఇచ్చిన వయస్సుకు సంబంధించిన ప్రకటననే వయస్సు రుజువుగా తీసుకోబడుతుంది.

6. పుట్టిన స్థలం :
భారతదేశంలో పుట్టినట్లయితే గ్రామం/పట్టణం/జిల్లా/రాష్ట్రం వంటి వాటి పేర్లను తెలియజేయండి.

7. బంధువుల పేరు:
దరఖాస్తుదారు అవివాహిత మహిళ అయితే తండ్రి/తల్లి పేరును తెలియజేయాలి. దరఖాస్తుదారు వివాహిత మహిళ అయిన సందర్భంలో భర్త పేరును తెలియజేయాలి. ఈ గడిలో వర్తించని వాటిని కొట్టివేయండి.

8. సాధారణ నివాస ప్రాంతం :
మీరు సాధారణంగా నివాసముంటున్న మరియు ఆ నివాసం క్రింది రిజిస్టర్ కాదలచుకున్నవారు ఆ నివాసం యొక్క ' పిన్‌కోడ్ తో సహా పూర్తి చిరునామాను అందు నిమిత్తంఇచ్చిన ఖాళీ స్థలంలో తెలియజేయండి.
మీరు సాదారణ నివాస రుజువు కోసం ఈ క్రింది వాటిని జతచేయండి.

(i). బ్యాంకు/కిసాను/పోస్టాఫీసు ప్రస్తుత పాసు పుస్తకం లేదా

(ii). దరఖాస్తుదారుని రేషన్ కార్డు/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఇన్‌కంటాక్స్ రిటర్న్ లేదా అసెస్‌మెంట్ ఆర్డరు లేదా

(iii). ఆ చిరునామాలో దరఖాస్తుదారు పేరుమీద లేదా ఆయన/ఆమె తల్లి/తండ్రి వంటి బంధువుల పేరుమీద వున్న ఇటీవలి నీటి/టెలిఫోను/ఎలక్ట్రిసిటి/గ్యాస్ కనెక్షను బిల్లులు.

(iv). తెలియజేసిన అడ్రసులో దరఖాస్తుదారుని పేరు మీద అందిన/బట్వాడా యిచ్చిన పోస్టల్ శాఖ పోస్టులు

గమనిక: ఇల్లు లేని వ్యక్తుల విషయంలో, బూత్ లెవెల్ అధికారి దరఖాస్తుదారు ఫారం 6లో ఇచ్చిన చిరునామాను, సదరు వ్యక్తి ఆ చిరునామాలో నిజంగా నిద్రిస్తున్నాడో లేదో తెలుసుకొనుటకు రాత్రి సమయంలో సందర్శిస్తారు. సదరు ఇల్లు లేని వ్యక్తి నిజంగా ఆ చిరునామాలో నిద్రిస్తున్నట్లు బూత్ లెవెల్ అధికారి పరిశీలనలో వెల్లడయితే, నివాస రుజువుకొరకు ఎట్టి ధృవపత్రములు అవసరంలేదు. బూత్ లెవెల్ అధికారి తప్పనిసరిగా ఒకసారి కన్నా ఎక్కువ రాత్రులు ఆ చిరునామాలో పరిశీలన కొరకు సందర్శించాలి.

9. ఓటర్ల జాబితాలో ఇప్పటికే చేర్చిన కుటుంబ సభ్యుల వివరములు:
నియోజక వర్గంలోని ప్రస్తుత ఓటర్ల జాబితాలో చేర్చినట్టి మీ కుటుంబ సభ్యులు అంటే తండ్రి/తల్లి/సోదరి/భార్య/భర్త పేరు, ఇతర వివరములను వ్రాయండి. ఇతర బంధువులు అంటే మామ/బాబాయ్/అత్త/చిన్నమ్మ, పెదనాన్న కుమారులు/కుమార్తెలు వంటి వారి పేర్లను తెలియజేయనవసరం లేదు.

10. ధృవీకరణ :
తెలియజేసిన చిరునామాలో ఏ తేదీ నుండి నివాసముంటున్నారో తెలియజేయండి. ఖచ్చితమైన తేదీ గుర్తులేని సందర్భంలో నెల, సంవత్సరమును తెలియజేయండి.
ఏదేని ఇతర నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో మీ పేరును ఇప్పటికే చేర్చినట్లయితే, గత చిరునామాను పిన్‌కోడ్ తో సహా స్పష్టంగా వ్రాయండి.
ఎన్నికల కమీషన్ జారీచేసిన ఫోటో గుర్తింపుకార్డు మీకు ఉన్నట్లయితే ఆ కార్డు నంబరును (ముందు భాగంలో ముద్రించిన) తెలియజేయండి. కార్డు జారీ చేసిన తేది (వెనుక భాగంలో ముద్రించిన) వివరాన్ని అందుకోసం నిర్దేశించిన గడిలో తెలియజేయండి. ఇరువైపులా స్వంతంగా ధృవీకరించిన కార్డు ఫోటోకాపీని జతచేయండి.

ఇతరములు:

చాలాచోట్ల ఓటర్ల జాబితాలో ఓటరు ఫోటోగ్రాఫును ముద్రించడం జరుగుతున్నది. దరఖాస్తుతోపాటు ఇటీవల తీయించుకున్న కలర్ పాస్‌పోర్టు సైజ్ ఫోటోగ్రాఫ్‌ను సమర్పించే అవకాశం మీకు ఉంటుంది. అవసరమయితే ఓటరు జాబితాలో మీ ఫోటోను ప్రింట్ చేయడానికి, గుర్తింపుకార్డును జారీచేయడానికి మీ ఫోటోను వినియోగించుకోవడమవుతుంది.

రశీదు, సమాచార భాగాలలో దయచేసి మీ పూర్తి పేరు, చిరునామా వ్రాయండి. మీకు ఇష్టమైతే, దయచేసి మీ మొబైల్ నెంబరు, ఇ-మెయిల్ ఐ.డి.లను నమూనాలో వ్రాయండి. వీటిని ఇచ్చినట్లయితే అవసరమైనపుడు దరఖాస్తుదారునితో ఓటరు నమోదు అధికారి సంప్రదించడానికి వాటిని ఉపయోగించవచ్చును.